# బిఆర్ఎస్ అభ్యర్థి యమునశ్యామ్ గెలుపు ఖాయం

**మాజీ కార్పొరేటర్ విట్టల్ రెడ్డి**



**విశ్వంభర, అలియాబాద్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ 9వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి యమున శ్యామ్ గెలుపు ఖాయమని చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అలియాబాద్ మున్సిపాలిటీ 9వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి యమునశ్యామ్ విజయాన్ని కోరుతూ విట్టల్ రెడ్డి గడపగడపకు తిరుగుతూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విట్టల్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను గుర్తించి ప్రజలు మర్చిపోలేరని గుర్తుచేసుకున్నారు. బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు గ్రహించారని అన్నారు. కాంగ్రెస్ ని నమ్మి మరొకసారి మోసపోయామని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. బి ఆర్ఎస్ అభ్యర్థిని తుమ్మ యమునశ్యామ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలియాబాద్ అభివృద్ధి ధ్యేయంగా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పని చేస్తారని అన్నారు. 9వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా తుమ్మ యమునశ్యామ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. విటల్ రెడ్డి ఆధ్వర్యంలో చైతన్యపురి నుంచి బిఆర్ఎస్ నాయకులు తరలివెళ్లి ముమ్మర ప్రచారం చేపట్టారు. ప్రచారంలో మాజీ కౌన్సిలర్ త్రివేది, నాయకులు పవన్ కుమార్, వీరన్న యాదవ్, నాగరాజు, విజయ్, ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే జైలు శిక్ష

**సీపీ రష్మీ పెరుమాళ్**



**విశ్వంభర-సిద్దిపేట:** బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ రష్మీ పెరుమాళ్ హెచ్చరించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు కేవలం జరిమానా మాత్రమే విధించేవారని, ఇకపై జైలు జైలుశిక్షా విధిస్తామన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలు సహకరించాలని, ఎవరైనా మద్యం తాగితే డయల్ 100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీనిచ్చారు.

## ముచ్చింతల్ ను సందర్శించిన సర్పంచ్



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రం, శాసన మండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ తో కలిసి శంషాబాద్ దగ్గరలోని ముచ్చింతల్ సమతా మందిరంను సందర్శించారు. చిన్న జీయర్ స్వామి వారిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు: ఎమ్మార్వో రేఖ నాయక్



**విశ్వంభర, నిజామాబాద్:** నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం సిర్పూర్ గ్రామంలో ఎమ్మార్వో రేఖ నాయక్ పర్యటించారు. ఎమ్మార్వో రేఖ నాయక్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. ప్రభుత్వం ఇసుక పాయింట్లు ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసి కేసులు నమోదు చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక పాయింట్లు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అందిస్తామని ఆమె అన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సీఎం కప్ కబడ్డీలో ఇనుగుర్తి జయకేతనం

**విశ్వంభర,ఇనుగుర్తి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎంకప్ పోటీలలో నియోజకవర్గస్థాయిలో ఇనుగుర్తి మండలం అసాధారణ ప్రతిభ కనపరిచి ప్రత్యర్థులను మట్టి కరిపించి కబడ్డీ క్రీడలో జయకేతనం ఎగురవేసి మొదటి స్థానం కైవసం చేసుకుంది. క్రీడా పోటీలు జిల్లా కేంద్రం మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం డివైఎస్ఓ ఓలేటి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. వాలీబాల్ క్రీడలో ఇనుగుర్తి మండలం నియోజకవర్గస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇనుగుర్తి ఫిజికల్ డైరెక్టర్ తాళ్ల ప్రణయ్ గౌడ్, కోమటిపల్లి వ్యాయామ ఉపాధ్యాయులు మధుకర్, క్రీడాకారులను ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ప్రజలు అభినందించారు.

## ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి: ఆరెపల్లి మోహన్



**విశ్వంభర, బాగ్ లింగంపల్లి :** విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ఆరెపల్లి మోహన్ అన్నారు. శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి అసోసియేషన్ సెక్రటరీ జనరల్ దానయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకునే దిశగా ముందుకు సాగాలని సూచించారు. గతంలో అనేక సమస్యలను ఐక్యంగా పరిష్కరించుకున్నామని గుర్తు చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారమే తన ప్రధాన ధ్యేయమని, వారికి అండగా ఉంటానని తెలిపారు. సంఘం బలోపేతానికి సభ్యులంతా ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం 2026 డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు గుర్రం వెంకట రత్నం, దండోరా శ్రీను, రవికుమార్, రమేశ్, ఆరెపల్లి శ్రీను, ఉపేందర్, కృష్ణ, చలపతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీస్కూల్ టీచర్ ట్రైనింగ్, యోగా కోర్సులలో అడ్మిషన్లు ప్రారంభం

**లక్ష్య ఎడ్యుకేషన్ అకాడమీ కో ఆర్డినేటర్ అనంతుల సతీష్**



**విశ్వంభర, కోదాడ:** ప్రభుత్వ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ద్వారా యోగా,ప్రీస్కూల్ టీచర్ ట్రైనింగ్ , ల్యాండ్ సర్వేయర్ ,ఎలక్ట్రిషన్, బ్యూటీషియన్, హెల్త్ కేర్ మల్టీ పర్పస్ అసిస్టెంట్, ఆఫీస్ ఆటోమేషన్ కోర్సులకు ఫిబ్రవరి 16 వరకు అడ్మిషన్లు తీసుకోవాలని కోదాడ లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు కోర్సుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రభుత్వ ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేస్తామని పేర్కొన్నారు. పదో తరగతి పాసైన వారు అడ్మిషన్లు చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు ఫోను నంబర్లను 9542107771, 7981528312 సంప్రదించాలని ఆయన అన్నారు.

## 41వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం





**విశ్వంభర, మిర్యాలగూడ :** మిర్యాలగూడ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ 41వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి గుడిపాటి శిరీష నవీన్ కుమార్ శనివారం ఇంటింటి ప్రచారం చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల పెంచడం, ఉచిత కరెంటు, 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ, ఉద్యోగ అవకాశాలు,పేద ప్రజలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, రైతు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు మద్దతు ధర ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేశారని అన్నారు . హస్తము గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డులోని ప్రతి సమస్యను పరిష్కరిస్తారనితెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అమృతం దుర్గా, అమృతం సత్యం,కాంగ్రెస్ నాయకులు మహేష్, కౌన్సిలర్ లక్ష్మీదేవి అమృతం,కజ్జం శ్రీనివాస్, శ్రీరాములు,అర్జున్, నీల వెంకట గణేష్,జగతి, సరస్వతి, లలిత,కాంగ్రెస్ కార్యకర్తలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దులపల్లిలో అక్షరాభ్యాస కార్యక్రమం



**విశ్వంభర, మహాదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎల్వల సరిత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం ద్వారా విద్యపై ఆసక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుచరిత, శ్రీ కల, హెచ్ఈవో నాగరాజు, ఏఎన్ఎం విజయ, ఆశ వర్కర్ స్వరూప, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## గో ఆధారిత సేంద్రియ రైతు "పెండెం వెంకన్న పటేల్'కు సన్మానం

**విశ్వంభర,ఇనుగుర్తి:** మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన గో ఆధారిత సేంద్రియ రైతు, ఆర్గానిక్ జిల్లా ఆదర్శ కర్షకులు పెండెం వెంకన్న పటేల్ ను తెలంగాణ గోశాలల సేవా సమితి ఘనంగా సన్మానించింది. హనుమ కొండ జిల్లా చింతగట్టులో శనివారం జరిగిన గో పోషకుల రైతుల సమ్మేళనంలో భారతదేశ ప్రకృతి వ్యవసాయ రూపకర్త పద్మశ్రీ అవార్డు గ్రహీత పాలేకర్ శిష్యులు ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల ప్రకృతి వ్యవసాయ రూపకర్త విజయ్ రామ్ చేతుల మీదుగా వెంకన్న పటేల్ ను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వెంకన్న పటేల్ మాట్లాడుతూ తాను గత కొన్ని సంవత్సరాలుగా గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ సాగు చేస్తున్నానని, ఇతరులను కూడా ప్రోత్సహించడంతో తనకు సన్మానం చేసినట్లు చెప్పారు.



## ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాసు పర్యటన





**విశ్వంభర,మహబూబాబాద్:** జిల్లాలోని పురపాలక సంఘాల పరిధిలో మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్,విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మహబూబాబాద్, మరిపెడ, డోర్నకల్, తొర్రూరు, కేసముద్రం లలో మున్సిపల్ కార్యాలయాలు, చెక్ పోస్ట్ లు పరిశీలించి, ఎన్నికల బరిలో ఉన్నా అభ్యర్థుల ఖర్చుల వివరాలు, ప్రచారం, ర్యాలీల అనుమతులు, తదితర ఎన్నికలకు సంబంధించిన వ్యయాలను నమోదు చేయాలని మండలాల వ్యయ పరిశీలకులకు సూచించారు. అభ్యర్థుల ఖర్చుల వివరాలను వారికి అర్థమయ్యే విధంగా వివరించాలని తెలిపారు.రోజువారి ఖర్చుల నివేదికను సమయం ముగిసిన వెంటనే ప్రతిరోజు పంపాలన్నారు. ప్రతి చెక్పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీ చేయాలని, వీడియో సర్వే లైన్ టీం, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి ఖర్చుల వివరాలను నమోదు చేయాలన్నారు.

## కందుకూరు గ్రామ శాఖ బీసీ సెల్ అధ్యక్షుడిగా గడేల ప్రశాంత్



**విశ్వంభర. మహేశ్వరం :** కందుకూరు మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, సర్పంచ్ సరికొండ పాండు ఆధ్వర్యంలో కందుకూరు గ్రామ శాఖ బీసీ సెల్ అధ్యక్షునిగా గడేల ప్రశాంత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ఈ పదవి ఇచ్చినందుకు నాయకులకు , సర్పంచ్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామపంచాయతీ పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో గ్రామ శాఖ బీసీ సెల్ అధ్యక్షులుగా చురుగ్గా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు సరికొండ మల్లేష్, బీసీ సెల్ మండల్ అధ్యక్షులు సరికొండ జగన్, కందుకూర్ ఉప సర్పంచ్. మమతా వెంకటేష్ గౌడ్, వార్డ్ మెంబర్స్ రాజశేఖర్ రెడ్డి, నరసింహ, రమేష్, కవిత జంగాచారి, గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా మాదారం విష్ణు, యూత్ అధ్యక్షుడిగా సిద్దు ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మహమ్మద్ ఫాయ్యు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

## సోనియాను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

**మహబూబాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్**

**డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్**

**విశ్వంబర, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని 26 వార్డులో శనివారం మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి 26వ వార్డు నుంచి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న భూక్య సోనియా సురేష్ నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ 26 వార్డు నుంచి సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూక్య సోనియా సురేష్ నాయక్ చేతి గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిపిఎం , పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు . ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహబూబాబాద్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ బట్టు దేవ్సింగ్, కాంగ్రెస్ పార్టీ 26 వార్డు అధ్యక్షులు బండి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండం వెంకన్న, పార్టీ నాయకులు , అభిమానులు , కార్యకర్తలు సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .



## క్రమశిక్షణ, కఠోర శ్రమ, ఆధ్యాత్మికతతోనే ఉన్నత శిఖరాలు : మాత సుదీక్షా





విశ్వంభర, హైదరాబాదు: భక్తి, క్రమశిక్షణ, ఆధ్యాత్మిక భావాలతోపాటు కఠోర శ్రమ ఉంటేనే మనిషి ఉన్నత శిఖరాలను అధిరోహించగలడని సద్గురు మాత సుదీక్షా అన్నారు. మనలోని చెడు భావాలను త్యాగం చేసి మంచి మార్గంలో నడవాలని, ఇతరుల సహాయార్థం ఎల్లప్పుడూ ముందుండాలని ఆమె పిలుపునిచ్చారు. దక్షిణ భారత రాష్ట్రాల నిరంకారి సంత్ సమాగం హైదరాబాదు నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం వేదికగా శనివారం ఘనంగా ప్రారంభమైంది. సద్గురు మాత సుదీక్షా, నిరంకారి రాజపిత రమిత్ ఆశీస్సులతో నిర్వహించిన ఈ సమాగానికి హైదరాబాదు మూడోసారి ఆతిథ్యమిచ్చిం ది. ఉదయం ఎన్టీఆర్ స్టేడియం పరిసరాలలో భారీ ర్యాలీతో కార్యక్రమాలు మొదలయ్యాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు శాంతి, సద్భావన, మానవ ఏకత్వ సందేశాలతో క్రమశిక్షణతో ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సభలో మాత సుదీక్షా భక్తులను ఉద్దేశించి ప్రసంగిం చారు. ఆధ్యాత్మికతతో పాటు కఠోర శ్రమ మానవ జీవితానికి ఎంత అవసరమో వివరించారు. ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే ఉన్నతమైన లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.